క్లుప్తంగా

అందుబాటులో ఉండాలి



అయిజ: విద్యుత్ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఏడీఈ గోవిందు అన్నారు. పట్టణంలోని డీఈ కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ ఇంజినీర్లు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు విద్యుత్ సమస్య కలుగకుండా చూడాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏఈలు బాలస్వామి, నరేందర్‌రెడ్డి, సబ్ ఇంజినీర్ శోభిత పాల్గొన్నారు.

పేదలకు చేయూత



రాజోళి: పేదలకు చేయూత ఇవ్వడమే తమ లక్ష్యమని రాబిన్ వుడ్ ఆర్మీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం చేనేత కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల్లో మిగిలిపోయే ఆహార పదార్థాలను జాగ్రత్తపర్చి.. పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. మిషన్ స్వదేశ్‌లో భాగంగా రాష్ట్రంలోని 50 గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మారుతి ప్రసాద్, అంజలి, సరిత, కరీం, శ్రవణ్, ఉపసర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా వహీదా ఖాతున్

ధరూరు: మండల తహసీల్దార్‌గా వహీదా ఖాతున్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గట్టు మండల తహసీల్దార్‌గా పని చేస్తున్న వహీదా ఖాతున్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో చేపట్టే అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. కాగా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత ధ్రువపత్రాల జారీలో ఆలస్యం చేయొద్దని జెడ్పీటీసీ పద్మ తహసీల్దార్‌ను కోరారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

అయిజ: పట్టణంలోని కట్టకింది తిమ్మప్ప స్వామి ఆలయం నుంచి గద్వాల రహదారి వరకు చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, సింగిల్‌విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయితే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.

రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు

గద్వాల క్రైం: మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై పోలీసు అసోసియేషన్ సభ్యులు ఏఎస్ఐ మహేష్, ఏఆర్ ఆర్ఐ మద్దిలేటి మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ట్రాఫిక్ ఎస్ఐకి గాయాలు

గద్వాల క్రైం: జిల్లా కేంద్రంలో మంగళవారం కొందరు యువకులు బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వాహనదారులు, పాదాచారులకు ఇబ్బందులకు గురి చేశారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ పోలీసు సిబ్బందితో కలిసి పాత బస్టాండ్ కూడలిలో యువకుల బైక్‌లను నియంత్రించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో ఓ వాహనదారుడు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎస్ఐని ఢీకొట్టాడు. ప్రమాదంలో ఎస్ఐ కుడిచేయికి గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శబ్ద కాలుష్యం చేస్తూ రోడ్లపై తిరుగుతున్న నాలుగు బైక్‌లను సీజ్ చేయడంతోపాటు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

కేఎల్ఐ, భీమా కాల్వల్లో పూడిక తీయాలి

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లాలోని కేఎల్ఐ, భీమా కాల్వల్లో ప్రవాహానికి ఆటంకంగా ఉన్న జమ్ము, పూడికను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ భీమా కాల్వల్లో పూడిక, జమ్ము పేరుకుపోవడంతో సాగునీరు ముందుకు వెళ్లకపోవడంతో కేతేపల్లి రైతులు ఆందోళన చెందుతున్నారని, కాల్వల పరిస్థితి అంతటా ఇదే విధంగా ఉందన్నారు. వేసవిలో కాల్వల్లో పూడిక, జమ్ము తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పాన్‌గల్‌తో పాటు పలు గ్రామాలకు కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు రావాల్సి ఉండగా.. భీమా కాల్వకు మాత్రమే నీటిని వదిలారని, వెంటనే కేఎల్ఐ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు.


గద్వాలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న టీజేఎస్ నాయకులు


జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత


అలంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


ధరూరు తహసీల్దార్ కార్యాలయంలో..


మానవపాడు ఉన్నత పాఠశాలలో..


అయిజలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


శాంతినగర్‌లో..


మల్దకల్ ఎంపీడీఓ కార్యాలయంలో..

త్రివర్ణ శోభితం

- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని పాఠశాలల నుంచి ప్రభాతభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నేతల వేషధారణతో ఆకట్టుకున్నారు. ప్రధాన చౌరస్తాల్లో జాతీయ గీతాలు ఆలపిస్తూ కోలాటం వేయడంతోపాటు విన్యాసాలు ప్రదర్శించారు. అనంతరం విద్యాసంస్థలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకం ఎగురవేసి వందనం సమర్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పలు పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో జాతీయ పతాకాలతో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి జాతీయ సమైక్యతను చాటారు. మేరా మట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పల్లె, పట్టణాల్లో పండుగ వాతావరణం కనిపించింది.


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ సృజన

- పోలీసుశాఖలో అత్యుత్తమ సేవలు అందించిన వెంకటయ్య, సుధాకర్, పరమేష్, ప్రేమ్‌కుమార్, శ్రీధర్, రామకృష్ణ, రాజు, కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణలకు ఎస్పీ సృజన చేతులమీదుగా మెడల్స్ ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


బీచుపల్లి పదో పటాలంలో..


కేటీదొడ్డిలో..


రామాపురం పాఠశాలలో..


గద్వాలలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్‌రెడ్డి


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థిని నృత్యప్రదర్శన


గంజిపేట ఉర్దూ మదర్సాలో..


అయిజ మండల పరిషత్ కార్యాలయంలో..


గట్టు తహసీల్దార్ కార్యాలయంలో..


దేశ నాయకుల వేషధారణలో గట్టు కేజీబీవీ విద్యార్థినులు


గద్వాలలో మాజీ సైనికులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు


రాజోళిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ఉండవెల్లిలో..


కలుగోట్ల కేజీబీవీలో..


ఎర్రవల్లి చౌరస్తా సరస్వతి పాఠశాలలో..

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు


గట్టులో బహుమతులు పొందిన విద్యార్థులు


ఉండవెల్లిలో విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

గద్వాల: పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీరవీంద్ర హైస్కూల్‌లో గతేడాది పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ బాలుర, బాలికోన్నత, అభ్యసన ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.2వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు విష్ణు, జహురుద్దీన్, పూర్వవిద్యార్థులు గిరిధర్‌కుమార్, పరుశరాముడు, నరేష్, లక్ష్మణ్, ఇస్మాయిల్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

గద్వాల అర్బన్: జాతీయ యువజన కాంగ్రెస్ తలపెట్టిన శక్తి సూపర్ షీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రతిభా విద్యార్థినులను శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో రాజీవ్‌రెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, వీరబాబు, రాంకుమార్, రాజేంద్ర, అలెగ్జాండర్, శివరాజ్, జమాల్, ఆనంద్, రఘునాయుడు, శ్రీకాంత్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

అలంపూర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఆలయ కమిటీ మాజీ చైర్మన్, న్యాయవాది నారాయణరెడ్డి సూచించారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గతేడాది 10వ తరగతి ఇంగ్లిష్ మీడియంలో 9.7 గ్రేడ్ సాధించిన ప్రజ్ఞ, శ్రీవల్లి, తెలుగుమీడియంలో 8.3 గ్రేడ్ సాధించిన మౌనిక, ఉర్దూ మీడియంలో 7.2 గ్రేడ్ సాధించిన అమీనాకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది గంగాధర్, ఉపాధ్యాయిని ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పలువురు అధ్యాపకులు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఇటీవల కళాశాల నుంచి బదిలీ అయిన అధ్యాపకురాలు గీత విద్యార్థుల చదువు నిమిత్తం రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, అధ్యాపకులు రాజేందర్, గాయత్రి, చలపతిరెడ్డి, కృష్ణవర్ధన్, శ్రీరాములు, అలీ పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు సానియా, మదియాకు దాతల సహకారంతో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

గట్టు: మండల కేంద్రంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. విద్యార్థులు గణేష్, రాకేష్, లక్ష్మణ్, శ్రావణి, విజయ, స్వామి, గాయత్రి, దేవేందర్‌కు రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేయడంతోపాటు మెమొంటో, గాంధీ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ స్వరాజ్యం గౌరవ సలహాదారు సత్యనారాయణ, సర్పంచ్ ధనలక్ష్మి, హెచ్‌ఎం ఓబులేష్, ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పరుశరాం, నర్సింహులుగౌడ్, నర్సింహులు, హజీపాషా, రాజుసాగర్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జీహెచ్‌ఎం


అలంపూర్‌లో నగదు బహుమతులను అందజేస్తున్న నారాయణరెడ్డి


అయిజలో ప్రిన్సిపాల్‌కు రూ.50వేల చెక్కు అందజేస్తున్న లెక్చరర్ గీత


జెండా ఎగురవేస్తున్న బీజేపీ నేత అరుణ


మున్సిపల్ కార్యాలయంపై జెండా ఎగురవేస్తున్న చైర్మన్ కేశవ్

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో పోతురాజు శంకరమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ట్రస్టు అధ్యక్షుడు పోతురాజు సోమనాద్రి ప్రారంభించారు. ఉచితంగా మినరల్ వాటర్ వసతి కల్పించిన సోమనాద్రిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జయచంద్రారెడ్డి, వెంకటన్నగౌడ్ పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు

శాంతినగర్: స్వాతంత్ర్య పోరాటంలో పలువురు మహిళలు కీలక పాత్ర పోషించారని, వారిస్ఫూర్తితో మహిళామణులు అన్ని రంగాల్లో రాణించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ అన్నారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రతిభావంతులైన ప్రజాప్రతినిధులు, యువతులు, మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగశిరోమణి, కృష్ణకాంత్, రాజ్‌కుమార్, శ్రీను, సంధ్య బాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.